క్లుప్తంగా

నియామకం



మహాముత్తారం: మండలంలోని నల్లగుంటమీ నాజీపేట గ్రామానికి చెందిన బండి గణేష్‌ను మున్నూరుకాపు మండల యూత్ అధ్యక్షుడిగా నియమించారు. ఆదివారం రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజీవ్ చేతులమీదుగా నియామక పత్రాన్ని అందజేశారు. తమ నియామకానికి సహకరించిన మున్నూర్ కాపు బంధు వర్గానికి పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు.

యువ నాయకుడికి పట్టం కట్టాలి

టేకుమట్ల: బీఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకుడు సిరికొండ ప్రశాంత్‌కు భూపాలపల్లి ఎమ్మెల్యేగా పట్టం కట్టాలని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు కత్తి సంపత్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరిన ఎమ్మెల్యే ఒకరిద్దరి మాటలు నమ్మి ఉద్యమ కారులను పట్టించుకోవడం లేదన్నారు. భూపాలపల్లిని జిల్లాగా మార్చి, రూ.వేల కోట్ల నిధులతో అభివృద్ధి చేసి చూపిన తెలంగాణ తొలి శాసన సభాపతి సిరికొండ మధుసూదనాచారి తనయుడు సిరికొండ ప్రశాంత్‌ను భూపాలపల్లి ఎమ్మెల్యేగా పట్టం కట్టేందుకు నియోజకవర్గ ప్రజలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఆయన వెంట సీనియర్ నాయకులు ఉన్నారు.

రేపు మండల సర్వసభ్య సమావేశం

వెంకటాపురం(కె): మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ చెరుకూరి సతీష్ కుమార్ అధ్యక్షతన రేపు(మంగళవారం) మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ అడ్డూరి బాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని అన్ని శాఖల అధికారులు, సభ్యులు సకాలంలో హాజరు కావాలని ఆయన కోరారు.

ఆర్థిక సాయం



భూపాలపల్లి రూరల్: మండలంలోని కొంపెల్లి గ్రామంలో పారిశుద్ధ్య కార్మికుడు చందుపట్ల భద్రయ్య(55) అనారోగ్యంతో ఆదివారం మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత పరామర్శించి అంత్యక్రియల నిమిత్తం గ్రామ పంచాయతీ నుంచి వారికి రూ.10 వేల ఆర్థిక సాయం అందించారు. సర్పంచ్ కాసగాని కవిత, ఎంపీఓ నాగరాజు, ఎంపీటీసీ పాతూరి సంధ్యారాణి, గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాజవీరు, కొంపల్లి కారోబార్ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

రేషన్ డీలర్ మృతి



సపురా(ఫైల్)

మంగపేట: మండలంలోని కమలాపురం ఒడిశా కాలనీకి చెందిన మహిళా పొదుపు సంఘం మహిళా రేషన్ డీలర్ సపురా(50) దివ్యాంగురాలు శనివారం రాత్రి మృతి చెందింది. మృతురాలు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు సపురా నెల రోజుల నుంచి జ్వరంతో బాధపడుతోంది. రెండు రోజుల క్రితం షుగర్ ఎక్కువ కావడంతో ఏటూరునాగారం ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఆమె ఆరోగ్య పరిస్థితి ఆందోళన కరంగా ఉండటంతో వైద్యులు వరంగల్ ఎంజీఎంకు రెఫరీ చేశారు. ఎంజీఎంలో వైద్యం పొందుతూ శనివారం రాత్రి మృతి చెందింది. మృతురాలుకు భర్త, ఇద్దరు కుమారులు ఉన్నారు.

శరన్నవరాత్రి ఉత్సవాలు షురూ..



వెంకటాపురం(ఎం): పూజలు చేస్తున్న సర్పంచ్ అశోక్ దంపతులు, భక్తులు

వెంకటాపురం(ఎం): మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాలను ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. తొలిరోజు బాలాత్రిపుర సుందరిదేవీ అవతారంలో అమ్మవారు దర్శనమిచ్చారు. సర్పంచ్ మేడబోయిన అశోక్ దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు చింతిరెడ్డి రమణారెడ్డి, పల్నాటి రమేష్, ముప్పు పూర్ణేందర్, అక్కపెల్లి అరవింద్, పల్నాటి సురేష్, బొంతల రవి, పోశాల చంద్రమౌళి, శ్రీధర్‌రెడ్డి, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

వెంకటాపురం(కె): మండలంలో ఘనంగా దేవీనవరాత్రి వేడుకలు ఆదివారం ప్రారంభమయ్యాయి. మండల పరిధిలోని బెస్తగూడెం, పాత్రాపురం అలుబాక, వెంకటాపురం మండల కేంద్రంలోని పాత మార్కెట్ సెంటర్, శివాపురం వీధి, రజక వీధి, దుర్గమ్మ గుడి సెంటర్లలో దేవి నవరాత్రి వేడుకలు ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో ప్రారంభమైయ్యాయి. ఉత్సవ మండపాల్లో అమ్మవారి విగ్రహాలను ప్రతిష్ఠింప చేసి నవరాత్రి వేడుకలను నిర్వహించనున్నారు. కాగా ఉత్సవ మండపాల్లో అమ్మరాకి నవరాత్రి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. నవరాత్రి మండపాల వద్ద ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా ఏర్పాట్లును చేశారు.



వెంకటాపురం(కె)లో..



గోవిందరావుపేటలో..

దుర్గాంబిక అవతారంలో అమ్మవారు

గోవిందరావుపేట: గోవిందరావుపేట మండలం చల్వాయి రామలింగేశ్వరస్వామి ఆలయంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారిని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించారు. ఈ మేరకు ఆదివారం వేదపండితుడు గోవర్ధన్ కిరణ్‌కుమార్ మంత్రోచ్చరణల నడుమ అమ్మవారికి పూజలు నిర్వహించారు. తొలి రోజు అమ్మవారు దుర్గాంబిక అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. పూజా కార్యక్రమంలో దంపతులు వాసం సుజాత-స్వామి, గింజిపెల్లి కిషోర్–అనిత, గాదం రమేష్, మూల కుమార్, రాకేష్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

‘ఆరు గ్యారంటీల’ను కాపీ కొట్టిన కేసీఆర్



మాట్లాడుతున్న బొల్లు దేవేందర్

ఎస్ఎస్ తాడ్వాయి: కాంగ్రెస్ పార్టీ ప్రకటించని ఆరు గ్యారంటీ పథకాలను సీఎం కేసీఆర్ కాపీ కొట్టి మేనిఫెస్టోను ప్రకటించినట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్ అన్నారు. మండల కేంద్రంలో పార్టీ కార్యాలయంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ విడుదల చేసిన మేనిఫెస్టో మభ్య పెట్టే విధంగా ఉందన్న విషయం ప్రజలకు పూర్తిగా అర్థమవుతుందన్నారు. కాంగ్రెస్ ప్రజా క్షేత్రంలో ముందున్న విషయాన్ని సీఎం కేసీఆర్ పసిగట్టి కలవరానికి గురవుతురన్నారు. కేసీఆర్ గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలదేన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఎన్ని జిమ్మిక్కులు చేసినా, ఎన్ని నాటకాలు ఆడినా ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. నియోజకవర్గ ప్రజలు సీతక్కకు వెన్నుదన్నుగా ఉన్నారని మళ్లీ బ్రహ్మాండమైన మోజార్టీతో విజయం సాధిస్తుందన్నారు. ఈ సమావేశంలో పీఏసీఎస్ చైర్మన్ పులి సంపత్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ సాంబయ్య, గ్రామ కమిటీ అధ్యక్షుడు పాక రాజేందర్, డైరెక్టర్ యానాల సిద్దిరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకుంటున్న సీతక్క

ములుగు రూరల్: ములుగు మండలంలోని పందికుంట గ్రామానికి చెందిన పత్తిపాక కుమార్, అమ్మ కొమురయ్య అనారోగ్యంతో బాధపడుతునారు. దీతో బాధితులను ఎమ్మెల్యే సీతక్క ఆదివారం పరామర్శించారు. ఆమె వెంట కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్‌గౌడ్, బానోత్ రవిచందర్, నూనేటి శ్యాం, తదితరులు ఉన్నారు.

ఏటూరునాగారం డివిజన్‌లోనే ఉంచాలి



నినాదాలు చేస్తున్న నాయకులు

ఎస్ఎస్‌తాడ్వాయి: తాడ్వాయి మండలాన్ని ఏటూరునాగారం డివిజన్‌లోనే ఉంచాలని తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు పులిసె బాలకృష్ణ డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని లింగాల గ్రామంలో కొర్నెబెల్లి గణేశ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఓ నాయకుడు ఏటూరునాగారం రెవెన్యూ డివిజన్ నుంచి తాడ్వాయి మండలాన్ని తొలగించేందుకు గ్రామ పంచాయతీ సర్పంచులను తీర్మానం ఇవ్వాలని బలవంతపు చర్యలు పాల్పడుతున్నాడని ఆరోపించారు. పరిపాలన సౌలభ్యం కోసం మండలాన్ని దూరం చేయడం కోసం తీవ్ర పయత్నాలు చేస్తున్నారన్నారు. ఆదివాసీలను మోసం చేసే వ్యక్తుల మాటలను నమ్మొద్దన్నారు. గిరిజనుల, గిరిజనేతరుల మధ్య చిచ్చు పట్టే కుట్రలు చేస్తున్నారన్నారు. ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొప్పుల రవి, లింగాల, యువకులు పాల్గొన్నారు.

‘ప్రవళికది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యే’

చిట్యాల: గ్రూపు 2 పరీక్ష వాయిదా పడిందని మనస్తాపానికి గురై హైదరాబాద్‌లో ఆత్మహత్య చేసుకున్న నిరుద్యోగి ప్రవళిక ఆత్మహత్య చేసుకోవడం ముమ్మాటికీ ప్రభుత్వ హత్యేనని కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధువంశీకృష్ణ ఆరోపించారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. నిరుద్యోగులతో రాష్ట్ర ప్రభుత్వం చెలగాటం ఆడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మృతి చెందిన ప్రవళిక కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

సంతాపం

వెంకటాపురం(కె): మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న శ్యామల ఆంజనేయులు అనారోగ్యంతో ఆదివారం మృతి చెందాడు. ఆయన మృతికి పాఠశాల ఉపాధ్యాయులు సంతాపం తెలిపారు. ఆంజనేయులు దహన సంస్కరాల కోసం ప్రభుత్వం నుండా రావాల్సిన నగదును కుటుంబ సభ్యులకు అందజేశారు. హెచ్ఎం జీవీవీ సత్యనారాయణ, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, సజాత, జయరామ్, సంతోష్, పుష్పలత, రాజేశ్వరావు తదితరులు ఉన్నారు.

నేడు సమావేశం

కాటారం: మండల కేంద్రంలోని బీఎల్ఎం గార్డెన్స్‌లో నేడు(సోమవారం) కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం నిర్వహించనున్నట్లు మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు హాజరవుతారని నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

గ్రామాల్లో కాంగ్రెస్ నాయకుల ప్రచారం



ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

మహాముత్తారం: మండల కేంద్రంలోని నేతకానిపల్లే, మాదారం గ్రామాల్లో కాంగ్రెస్ మండల నాయకులు ఇంటింటా తిరుగుతూ ఆదివారం ప్రచారం నిర్వహించారు. మహాలక్ష్మి, రైతుభరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇంటిపథకం, యువ వికాసం, చేయూత పింఛన్ ఆరు గ్యారంటీ పథకాలపై వివరిస్తు ప్రజలకు అవగాహన కల్పించారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని గ్రామస్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పక్కల సడువలి, పీసీసీ మెంబర్ బెల్లం కొండ కిష్టయ్య, జెడ్పీటీసీ శారద, కోఆప్షన్ మెంబర్ నజీర్‌ఖాన్, పీఏసీఎస్ మాజీచైర్మన్ రాజమల్లు, ఉప సర్పంచ్ వేముల మధూకర్, నాయకులు లింగమల్ల దుర్గయ్య, మార్క బాపు, పొగె రాజయ్య, గందం లచ్చయ్య తదితరులు ఉన్నారు.

‘గండ్ర’ ఎంపికతో సంబురాలు



బుచ్చిరెడ్డికి స్వీట్ తినిపిస్తున్న నాయకులు

శాయంపేట: భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గండ్ర సత్యనారాయణ రావును ఎంపిక చేసినందుకు ఆదివారం మండల కేంద్రంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు స్వీట్ల పంపిణీ చేసి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి మాట్లాడుతూ.. గండ్ర సత్యనారాయణ రావును ఎంపిక చేసినందుకు ఏఐసీసీ, టీపీసీసీ నేతలకు కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో సత్యనారాయణ రావు గెలుపు ఖాయమన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు వలీ హైదర్, వైనాల కుమారస్వామి, మామిడిపల్లి సాంబయ్య, నిమ్మల రమేష్, కుక్కల భిక్షపతి, బాసాని మార్కండేయ, పత్తి శ్రీను, రఫీ, రాజేందర్, వీరన్న, కట్టయ్య, కుమారస్వామి పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గెలుపే లక్ష్యం



మాట్లాడుతున్న రాజ్యలక్ష్మీ

ములుగు రూరల్: బీఆర్ఎస్ ములుగు అభ్యర్థి బడే నాగజ్యోతి గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు, నాయకులు పని చేయాలని దేవగిరిపట్నం ఎంపీటీసీ సభ్యురాలు సానికొమ్ము రాజ్యలక్ష్మీ–రమేష్ అన్నారు. ఈ మేరకు ఆదివారం గ్రామంలో రెండు క్లస్టర్ల పరిధిలో 100 ఓట్ల ఇన్‌చార్జ్‌లను నియమించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. 100 ఓటర్ల ఇన్‌చార్జ్‌లకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో దొడ్డ వెంకట్ రెడ్డి, వాంకుడోత్ రాందాస్, వెంకటేశ్వర్‌రెడ్డి, కొండి సాంబయ్య, కరన్‌సింగ్, బద్రునాయక్, కృష్ణారెడ్డి, మల్లయ్య, బాలాజీ, కిరణ్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

హక్కుల సాధనకు సంఘటితంగా ఉద్యమించాలి



సమావేశంలో మాట్లాడుతున్న దేవేంద్రరావు

శాయంపేట : కళాకారులు తమ హక్కుల సాధన కోసం సంఘటితంగా ఉద్యమించాలని కోలాట కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు పోలుసాని దేవేంద్రరావు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన కోలాటా కళాకారుల సమావేశంలో ముఖ్యఅతిథిగా ఆయన మాట్లాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో కళాకారులు సమిష్టిగా ఉద్యమించి కేసుల పాలైనా.. ప్రభుత్వం తగిన గుర్తింపు ఇవ్వడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుపేద కళాకారులకు ఇళ్ల స్థలాలు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, హెల్త్ కార్డులు, రూ.10లక్షల బీమా సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కార్యక్రమంలో కళాకారులను ప్రభుత్వం వినియోగించుకోవాలని కోరారు. కళాకారులకు తగిన గుర్తింపు ఇవ్వకుంటే రాబోయే రోజుల్లో ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కుడుమల కుమార్, మండల అధ్యక్షుడు చంద్రయ్య, కళాకారులు పాల్గొన్నారు.

గుడుంబా స్థావరాలపై దాడులు



మహదేవపూర్: దాడులు చేస్తున్న అధికారులు



గోవిందరావుపేటలో..



మహాముత్తారంలో..

మహాముత్తారం: మండలంలోని నిమ్మగూడెం గ్రామానికి చెందిన తడంన్ల సారయ్య ఇంటివద్ద గుడుంబా తయారు కోసం ముడి సరుకులు నిల్వ చేసినట్లు సమాచారం తెలుసుకున్న ఎస్సై సుధాకర్ ఆదివారం దాడి చేసి 800 లీటర్ల బెల్లం పానకాన్ని పారబోశారు. గుడుంబా తయారీకి ఉపయోగించే డ్రమ్ములను, బిందెలను ఇతర సామగ్రిని ధ్వంసం చేశారు. అనంతరం గ్రామంలో ఇంటింటా తనిఖీలు నిర్వహించి గుడుంబాను అరికట్టడానికి అందరు సహకరించాలని గ్రామస్తులకు సూచించారు. అదే విధంగా గ్రామంలో బెల్టుషాపులు నిర్వహించొద్దని సూచించారు. ఎస్సై వెంట సీఆర్పీఎఫ్, సివిల్ పోలీసులు తదితరులు ఉన్నారు.

గోవిందరావుపేట: మండలంలోని రంగాపురంలో పస్రా ఎస్సై షేక్ మస్తాన్ ఆదివారం సిబ్బందితో కలిసి గుడుంబా స్థావరాలు, బెల్ట్‌షాపులపై దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా గుడుంబా అమ్మకాలు చేపడుతున్న నూనావత్ సరోజన, వట్టం జయమ్మ, అజ్మీరా విజయ వద్ద నుంచి 30 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. అనంతరం మొద్దులగూడెంలో బెల్ట్ షాపులపై పాడియా రాజు, పంగ గణేష్ షాపులు నిర్వహిస్తుండగా దాడులు నిర్వహించారు. దాడుల్లో రూ.12,900ల విలువ గల మద్యం స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరిపై కేసు నమోదు చేశారు.

10 లీటర్ల గుడుంబా పట్టివేత

చిట్యాల: మండలంలోని చల్లగరిగలో ఆదివారం పోలీసులు తనిఖీలు చేపట్టగా బామర్ కిరణ్‌సింగ్ ఇంట్లో 10 లీటర్ల గుడుంబా లభ్యమైనట్లు ఎస్సై జంగిలి రమేశ్ తెలిపారు. గుడుంబాను స్వాధీనం చేసుకుని అతడిపై కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. పోలీస్ సిబ్బంది యాకయ్య, లాల్‌సింగ్, లింగన్న, పాల్గొన్నారు.

మహదేవపూర్‌లో..

మహదేవపూర్: మండలంలోని ఎన్కపల్లి గ్రామంలోని గుడుంబా స్థావరాలపై ఎస్సై రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం దాడులు నిర్వహించారు. గుడుంబా తయారు చేసి ఇతర గ్రామలకు తరలిస్తున్నారనే సమాచారంతో గ్రామంలో గ్రామ శివారులో అడవిలో తనిఖీలు చేపట్టారు. ఈ దాడుల్లో 50 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకోని 4వేల లీటర్ల బెల్లం పానకం పారబోశారు. ఈ మేరకు ఎన్కపల్లికి చెందిన ఒక వ్యక్తి మహాముత్తారం మండలం కోర్లకుంట గ్రామనికి చెందిన ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఈ దాడుల్లో సివిల్ సీఆర్పీఎస్ పోలీసులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల సంబురాలు



మంగపేట: సంబురాలు చేసుకుంటున్న నాయకులు



మహదేవపూర్‌లో..



మల్హర్‌లో..

మంగపేట: సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టి ఎన్నికల మెనిఫేస్టోపై హర్షం వ్యక్తం చేస్తు బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో టాపాసులు పేల్చి తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతుబంధు సభ్యులు పచ్చా శేషగిరిరావు, మాజీ జెడ్పీటీసీ వైకుంఠం, మండల పార్టీ మహిళా అధ్యక్షురాలు గోమ్కుల లక్ష్మి, నాయకులు తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

మల్హర్: సీఎం కేసీఆర్ విడుదల చేసిన మేనిఫెస్టో ప్రకటనతో మండలంలోని కొయ్యూరులో బీఆర్ఎస్ నాయకులు ఆదివారం సంబురాలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా బాణాసంచా కాల్చి హర్షం వ్యక్తం చేశారు. కేసీఆర్ విడుదల చేసిన మేనిఫెస్టో రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్కరికి ఉపయోగపడేలా తయారు చేయడం జరిగిందని పేర్కొన్నారు. మూడో సారి ముఖ్యమంత్రి పదవి చేపట్టి హాట్రిక్ సాధిస్తాడాని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం, శేఖర్, రమేష్, బాపు, మలయ్య, వెంకటేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మహదేవపూర్: సీఎం కేసీఆర్ ఎన్నికల మెనిఫేస్టో విడుదల చేయడంతో బీఆర్ఎస్ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆదివారం సంబురాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాటారం మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పెండ్యాల మమత, సర్పంచ్ శ్రీపతిబాపు, ఉప సర్పంచ్ సల్మాన్, సినియర్ నాయకులు తడకల రమేష్, మనోహర్, కురతోట రాకేష్, కుంభం పద్మ, గీతబాయి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

గోవిందరావుపేట: మండలంలోని బస్సాపూర్‌లో స్టార్ హెల్త్ అడ్వైజర్ ఆధ్వర్యంలో చక్రవర్తి ఆస్పత్రి సౌజన్యంతో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ మేరకు ఆదివారం రోగులకు బీపీ, షుగర్, ఈసీజీ పరీక్షలు నిర్వహించారు. ఆస్పత్రి యాజమాన్యం తరుణ్‌కుమార్ రెడ్డి , సీనియర్ వైద్యులు మోహన్‌రెడ్డి, చంద్రిక రెడ్డి, శ్వేతలతో వైద్య పరీక్షలు నిర్వహించి సుమారు రూ.లక్ష రూపాయల మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్టార్ హెల్త్ అడ్వైజర్ అంకం వినయ్ కుమార్, సర్పంచ్ సింగం శ్రీలత-చంద్రయ్య, ఉప సర్పంచ్ బేతి దేవేందర్‌రెడ్డి, గునుగంటి శ్యామ్‌రాజ్, సంతోష్, చక్రవర్తి పాల్గొన్నారు.